VICTORY

విక్టరీ

బాలల బొమ్మల

# సుందర కాండ



నాగినేని లీలాప్రసాద్



# బాలల బొమ్మల

# సుందరకాండ

మూలము

వాల్మీకి సంస్కృత రామాయణము

నాగినేని లీలా ప్రసాద్

విక్టరీ పబ్లిషర్స్

డోర్. నెం. 30-17-3ఎ, వారణాశివారి వీధి, సీతారాంపురం,
విజయవాడ- 520 002. ఫోన్ : 0866 - 2444156.

బాలల బొమ్మల

# సుందరకాండ

నాగినేని లీలాప్రసాద్
*జె.బి. నగర్, # 4-120/6*
*ఎ.సి.సి. (పోస్ట్), మంచిర్యాల*
*ఆదిలాబాద్ జిల్లా - 504209.*
*సెల్ : 9247335387*

© Ln.**I. Rama Kumar,** PMJF
Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.

ప్రథమ ముద్రణ : 2014

**వెల : రూ. 50-00**

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
30-17-3A, వారణాశివారి వీధి,
సీతారాంపురం, విజయవాడ - 2.
**ఫోన్ : 0866 - 2444156**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ - 520 003.
**ఫోన్ : (0866) 2570192, 2570309**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మి నికేతన్,
రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాదు - 500027.
**ఫోన్ : (040) 65528228, 24653879**
**(ఫాక్స్) 24745257, సెల్ : 9346771314**

**మనవి :** మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపు లలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచి లలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదించగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియచేసిన తదుపరిముద్రణలో సరిచేయగలం. ఏ విషయమైన **ramakumarimmadisetty@yahoo.com** మెయిల్‌కు తెలియ జేయవచ్చును. మీకు కావలసిన పుస్తకాలకు : **SBI online A/c. No. 32987503888 విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.

***Published by :* విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ**

**We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.**

**అనతి కాలంలోనే అత్యంత మనోరంజకంగా, హృదయోల్లాసిగా, రమణీయంగా తీర్చిదిద్ది పుస్తక రూపంలో తీసికొచ్చిన విక్టరీపబ్లిషర్స్ అధినేత లయన్ ఐ. రామకుమార్ గారికి శతధా అభినందనలు. కృతజ్ఞతలు...**

**- రచయిత**

# విషయ సూచిక


1. హనుమంతుడు సముద్రమును దాటుట ...................... 7
2. హనుమంతుడు సీతాదేవికై వెదకుట ...................... 19
3. అశోకవనములో సీత ......................................... 34
4. లంకాదహనమ్................................................ 50
5. హనుమంతుని విజయోత్సాహము ........................ 67



# నమస్సుమమాలికలు



విఘ్నేశ్వరం శివమనోల్లసితార విందం
దేవర్షివందిత వినాయకదేవ దేవం।
గౌరీసుతం సకల విఘ్ననివారణార్థం
కామప్రదం శుభకరంచ నమామి దేవం ॥





వాగ్దేవ తేతిచతురానన సుందరీతి
వాణీతి భక్తసు జనావళికీర్తితాచ।
శ్వేతాంబరావృత సుబుద్ధి ప్రదాయి నీంచ
జ్ఞానంచ దాస్యతు సరస్వతినౌమి నిత్యమ్॥

భక్త్యా జనానిత వభక్తి యుతంచ గీతైః
ఆలాపతేభజ తిరాగ యుతంచ దేవ।
రక్షస్వతాన్సుమ నసామహనీయ దేవ
శ్రీసాయి నాథమ మదేహి కరావలంబమ్॥





భక్తార్తి భంజన దదాతు సుమోక్ష మార్గం
లంకాపురీ దహన దుష్టవిదూర ధీర!
రోగాన్ సమస్త మపినాశయ పుణ్యమూర్తే
శ్రీ ఆంజనేయ మమదేహి కరావలంబమ్॥

*బాధలలో ఉన్న భక్తులను రక్షించువాడా ! మోక్షమునకు మంచి మార్గమును ప్రసాదించువాడా! ధైర్యవంతుడా! దుష్ట సంహారము చేయువాడా! లంకా నగరమును కాల్చివేసినవాడా! రోగములను అన్నింటిని నాశనము చేయుము – ఓ పుణ్యమూర్తీ! ఆంజనేయా (నీ ఆపన్న) హస్తమును నాకు ఆధారముగా నిచ్చి కాపాడుమయ్యా.*

# 1

# హనుమంతుడు సముద్రమును దాటుట

హనుమంతుడు – "రావణుడు అపహరించుకొని పోయిన సీతాదేవిని" వెదకాలని బయలుదేరాడు. రావణుడు లంకలో ఉంటాడు. కాబట్టి లంకకు వెళ్ళి వెదకాలనుకున్నాడు. తన ఆత్మీయులు, బలపరాక్రమ వంతులు అయిన వానర మిత్రులతో కలిసి మహేంద్రగిరి పర్వతము చేరుకున్నాడు. మహేంద్రగిరిపై నిలబడిన హనుమంతుడు తన దృష్టిని లంకవైపుకు సారించాడు.

కర్తవ్యం గుర్తు కొచ్చింది. పరాక్రమం పొంగులు వారింది. ఆవేశం ఉప్పొంగింది. ఆకాశమంత ఎత్తున తన ఆకారాన్ని పెంచేశాడు. సకలదేవతలకు నమస్కరించాడు.

బాహులతో, పాదాలతో పర్వతాన్ని గట్టిగా అదిమిపెట్టి "హుం" అంటూ పెద్దగా శబ్దంచేస్తూ ఒక్కసారిగా ఆకాశంలోకి ఎగిరాడు.

అదిమిపెట్టి వదిలాడేమో పర్వతం కంపించిపోయింది. ఆ కంపనతో పర్వతం మీది వృక్షాలకు ఉన్న పూలన్నీ గుట్టలుగుట్టలుగా రాలిపోయాయి – పర్వతంపైన ఉన్న జంతువులన్నీ భయపడ్డాయి. అడ్డదిడ్డంగా పరిగెత్తేవి



కొన్ని - భయంకరశబ్దాలు చేసేవి కొన్ని - వేలాది చెట్లకొమ్మలరాపిడికి భగ్గున మంటలు చెలరేగాయి -

అసలేం జరిగిందోనని కొండపైనున్న విద్యాధరులు మహర్షులు గుంపులు గుంపులుగా నిలబడి చూడసాగారు.

ఇంతలో ఆకాశంలో కొన్ని మాటలు వినిపించాయి – "ఆకాశంలో ఎగిరిపోతున్న వాడు హనుమంతుడు. రామకార్యం నెరవేర్చమని సుగ్రీవునిచే ప్రేరిపింపబడ్డాడు. కార్యం నెరవేర్చాలనే పట్టుదలతో ఉన్నాడు. కాబట్టే వేగంతో, ఆవేశంతో, వెళ్ళి పోతున్నాడని"– ఆ మాటలను విన్నవారంతా ఆంజనేయుని తనివితీరా చూడసాగారు.

"లంకలో సీత కనిపించిందా సరే! లేదా రావణునే బంధించి తీసుకువస్తాను." అని హనుమ మిత్రులతో పలికి అతివేగంగా ఎగిరి పోసాగాడు. ఆంజనేయుని వేగపు గాలి ఒత్తిడికి చెట్లు పెకలింపబడ్డాయి – హనుమంతునితో కొంతదూరం వెంబడించి సముద్రంలో పడిపోయాయి ఆచెట్లన్నీ....

అలా ఆకాశంలో ఆవేశంగా పోతున్నాడు ఆంజనేయుడు. అతని రెండుకనులు సూర్యచంద్రులవలె మెరసిపోతున్నాయి – పైకి లేచిన వాలము ఇంద్రధ్వజము మాదిరిగా కన్పిస్తోంది.

పైనపోతున్న హనుమంతుని వేగానికి సముద్రపునీరు పెద్దఎత్తున అలలు అలలుగా అతనిని అనుసరింపసాగాయి – ఇంకా పైకి లేచిన నీటితుంపరుల సమూహము తెల్లని మేఘంలా మెరసిపోతోంది.

హనుమ వేగానికి సముద్రపు నీరు అట్టడుగు వరకు అల్ల కల్లోలమౌతుంది – అలా జలం తొలగిపోవటంతో పెద్దపెద్ద తిమింగలాలు,

తాబేళ్ళూ బయటపడిపోయి భయంతో వణికి పోసాగాయి – బయట పడిన సర్పాలు పైన పోతున్న హనుమను చూచి భయపడి పోసాగాయి – "అమ్మో పైన పోయేది గరుత్మంతుడే మోనని" అలా ఆకాశాన ఎగిరిపోతూ ఉన్న "హనుమంతునికి ఎలాగైన సాయం చేయాలి – కొంత విశ్రాంతిని కల్పించాలి" అనుకున్నాడు సాగరుడు ......ఎలా......ఆలోచించాడు.

తన గర్భంలోనే దాగి ఉన్న మైనాకుడు గుర్తుకు వచ్చాడు – వెంటనే అతన్ని పిలిచి ఇలా చెప్పసాగాడు –

"మైనాకా; నీవు ఇంద్రుని వల్ల కష్టాల్లో పడ్డప్పుడు నిన్ను రక్షించింది వాయుదేవుడే గదా! ఆకాశంలో పోయే ఈ ఆంజనేయుడు వాయుదేవుని కుమారుడే గదా! అతనికి విశ్రాంతిని కల్గిస్తే నీవు కొంతవఱకైనా వాయుదేవునకు కృతజ్ఞతను చూపినవాడవు కాగలవు. మరి "నీకేంటి ఈ తాపత్రయం" అంటావా?.....

నేను సగరవంశమునకు చెందినవాడను. శ్రీరాముడు కూడ ఇక్ష్వాకు వంశస్థుడే – అంటే మా వంశవృక్షానికి చెందినవాడే – కనుక శ్రీరామ కార్యార్థియైన హనుమకు విశ్రాంతి కల్గిస్తే కొంతైనా రామునకు కృతజ్ఞతను చూపుకున్నవాడిని కాగలను. మన ఇద్దరి కాంక్షలను నెరవేర్చుకోవాలంటే నీవే తగినవాడవు.

కనుక మనిద్దరి కృతజ్ఞతలను తీర్చుకోవాలనుకుంటే హనుమకు సహకరించ వలసిందే – "అదెలా" అంటావా? నీవు పైకి, కిందకు, ఈ ప్రక్కకు ఆప్రక్కకు ఏ దిక్కుకైనా పెరిగే శక్తి కలవాడవు. ఒక్క సారిగా పైకిలే, నీ శిఖరాలపై హనుమకు విశ్రాంతి కల్గించు – లే....లెమ్ము అని ప్రోత్సహించాడు సాగరుడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Balala+Bommala+Sundarakanda**

* * *